www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -365 ఆదివారం 12 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర





నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం

2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు

42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్

బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం

పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 11(ప్రజావినికిడి):** కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు.

మిగతా 2లో.

## ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?

లెబనాన్ విషయంలో అస్పష్టత



**ఇస్లామాబాద్ :ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని,చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి.

మిగతా 2లో.

## మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

-అధికారంలోకి వస్తే బెంగాల్‌లో అమలు చేస్తాం

-ఎన్నికల సభలో ప్రకటన



**జంగీపూర్ : ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడి మరోసారి విద్వేష రాజకీయాలకు తెరతీశారు. ఎన్నికలలో లబ్ధి పొందడమే లక్ష్యంగా యూనిఫాం సివిల్‌కోడ్ (యుసిసిసి) అంశాన్ని ప్రస్తావించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని జంగీపూర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ

మిగతా 2లో.

## మోదీ, రాహుల్ సంభాషణ..

పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..

మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి

పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్ద నివాళి కార్యక్రమం

కాసేపు పలు విషయాలపై మాట్లాడుకున్న మోదీ, రాహుల్



**న్యూఢిల్లీ : ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** దేశ రాజకీయాల్లో ఉప్పు- నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని 'ప్రేరణ స్థల్' వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళు లర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

మిగతా 2లో.

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

రూ.15 వేల కోట్ల విలువైన 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ఆపరేషన్


కబ్జాలకు ఆస్కారం లేకుండా చుట్టూ ఫెన్సింగ్

ముఖీం గెస్ట్‌హౌస్‌తో పాటు ఫామ్‌హౌస్ నేలమట్టం



2లో.

## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి




**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** :మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

సీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం



**అమరావతి, ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోకుండా, కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులు వేసవి సెలవుల్లో పౌష్టికాహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ కూటమి ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మధ్యాహ్న భోజనం అందుతుంది,

మిగతా 2లో.

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా.. అవి కెసిఆర్ ఎన్నికలే

కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు -అనేక హామీలతో రేవంత్‌డబ్బా

నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం -ఇబ్రహింపట్నం కార్యకార్తల భేటీలో కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహింపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు



మిగతా 2లో.

# ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

**మొదటిపేజీ తరువాయి**

ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు 'అల్‌జజీర' వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరిచినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది.ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు. మరోవైపు చర్చలు జరుగుతున్న సమయంలో కూడా ఇజ్రాయల్ లెబనాన్‌పైకాల్పులు కొనసాగించింది.

**తొలుత పాక్ ప్రధానితో భేటీ**

ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేతృత్వంలోని అమెరికా బృందం, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గలిబాఫ్ నేతృత్వంలోని ఇరాన్ ప్రతినిధి బృందం తొలుత పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో విడివిడిగా భేటీ అయ్యాయి. అనంతరం ఇస్లామాబాద్ నగరంలోని ఒక ఫైవ్ స్టార్ హోటల్ వేదికగా అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి. తొలుత వేర్వేరు గదుల్లో కూర్చున్నారు. వారు పాకిస్తాన్ అధికారుల ద్వారా పరస్పరం సందేశాలను ఇచ్చి పుచ్చుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామ అనంతరం ముఖాముఖి సమావేశమయ్యారు.

**అమెరికా, ఇరాన్ ప్రతినిధులు వీరే**

అమెరికా ప్రతినిధి బృందంలో వైస్ ప్రెసిడెంట్ జె.డి వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సలహాదారు, అల్లుడు జేర్డ్ కుష్నెర్ ఉన్నారు. ఇక ఇరాన్ ప్రతినిధి బృందంలో ఆ దేశ పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘెర్ ఘాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఉన్నారు. అమెరికా ప్రతినిధి బృందం ప్రత్యేక విమానంలో శనివారం తెల్లవారుజామునే ఇస్లామాబాద్‌కు చేరుకుంది. ఇక ఇరాన్ ప్రతినిధులతో కూడిన విమానం శుక్రవారం రాత్రి పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించగానే, దాని చుట్టూ యుద్ధ విమానాలను మోహరించి ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్(అవాక్స్)తో పాకిస్తాన్ వాయుసేన భద్రతను కల్పించింది. ఇరాన్ విమానం ఇస్లామాబాద్‌కు చేరుకునే వరకు ఇదే విధమైన పకడ్బందీ పహారాను అందించారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**



కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఃయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**అమీన్‌పూర్ ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**



అనతికాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన హైడ్రా నగర చరిత్రలో నిలిచిపోయే భారీ ఆపరేషన్‌ను నిర్వహించింది. 861 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రాతో కలిసి రెవెన్యూ, మున్సిపల్ శాఖలు కాపాడాయి. ఈ భూమి విలువ మార్కట్లో రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. పేదవాడి పక్షాన నిలబడే ఒక అభయహస్తం అని అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ సాక్షిగా హైడ్రా నిరూపించింది. సాధారణంగా కూల్చివేతలు జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలిచే ప్రజలు, ఇక్కడ మాత్రం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం గమనార్హం. దశాబ్దాలుగా సామాన్యుల కండ్ల ముందే ప్రభుత్వ భూమిని చెరబట్టిన భూ బకాసురుల అహంకారాన్ని కూల్చివేసింది.పేదవాడు కట్టుకున్న చిన్నపాటి గూడుకు హైడ్రా అండగా నిలిస్తే.. రూ.వేల కోట్ల ప్రభుత్వ సంపదను కాపాడే క్రమంలో అది వజ్రాయుధంలా మారింది. అదే సమయంలో తమ ఇండ్లు సురక్షితంగా ఉన్నాయని తెలుసుకున్న ఐలాపూర్ వాసుల కండ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. శనివారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్ శాఖలతోపాటు ఇతర విభాగాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి. ఇప్పటికే అక్కడ ఇండ్లు కట్టుకుని ఉన్న వారిని మినహాయించి మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇండ్లు కట్టుకున్న పేదలు, సామాన్యులు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎప్పటికప్పుడూ అధికారులు మైక్ ద్వారా స్థానికులను అప్రమత్తం చేశారు.యథాతథ స్థితిని కొనసాగించాలనే కోర్టు ఉత్తర్వులను ఏమాత్రం లెక్క చెయకుండా ప్లాట్లుగా అమ్మేస్తున్న వారికి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి హైడ్రా చెక్ పెట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య 861 ఎకరాలకు ఫెన్సింగ్ వేసింది. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో హైడ్రా యంత్రాంగం ఈ భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఐలాపురంలోని భూముల విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని 2013లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా 2.20 ఎకరాల్లో ముఖీం సోదరుడు ఎంఏ అజీం నిర్మించిన 6 అంతస్తుల 3 టవర్లను తొలగించారు. స్విమ్మింగ్‌పూల్ సహా విలాసవంతంగా నిర్మించుకున్న ఇంటిని, చుట్టూ 40 ఎకరాల మేర గడీలు పెట్టి నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌ను, గుర్రాల శాలలను తొలగించారు.

**పెండింగ్‌లో కోర్టు తీర్పులు**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని 1 నుంచి 220 సర్వే నెంబర్ల వరకూ 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. నిజాం పాలకులకు చెందినదిగా ఇది రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ ప్రకారం ప్రభుత్వ భూమిగా రికార్డులకెక్కింది. మరోవైపు ఈ భూములపై హైకోర్టులో స్టే కొనసాగుతోంది. కోర్టు తీర్పులు పెండింగ్ ఉండగా.. ఆ భూమితో ఎలాంటి సంబంధమూ లేని ముఖీంతోపాటు అతని అనుచరులు ఇష్టానుసారంగా అమ్మకాలు చేస్తుండటాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వందల కోట్ల రూపాయిల గడించడమే కాకుండా వ్యవస్థలన్నిటినీ మేనేజ్ చేసుకుంటూ కోట్లు గడించినట్టు ఆరోపణలు ముఖీం మీదున్నాయి. మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అక్కడ దాదాపు 400 ఎకరాలకుపైగా ఇండ్ల నిర్మాణాలు జరిగాయి. దాంతో పేదలు కట్టుకున్న ఇండ్లను మినహాయించి ఖాళీగా ఉన్న 861 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడారు.

**ప్రభుత్వ భూమే..**

నిజాం పాలకుల దగ్గర దివాన్‌గా ఉన్న వ్యక్తి దగ్గర ముఖీం తండ్రి పని చేసేవాడని, ఆయనతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 19 ఎకరాల భూమి ముఖీం తండ్రికి సమకూరిందని స్థానికులు చెబుతున్నారు. అయితే, ఇదంతా ప్రభుత్వ భూమే అయినప్పటికీ ముఖీం తండ్రికి చెందిన 19 ఎకరాల భూమిలో కూడా లేఔట్ వేసి అమ్మేసినట్టు చెబుతున్నారు. ఇప్పుడు ఆ 19 ఎకరాలతోపాటు.. మరో 21 ఎకరాల మేర కబ్జా చేసి ఫామ్‌హౌస్ నిర్మించినట్టు అక్కడి లే ఔట్ ప్లాట్ల యజమానులు ఆరోపిస్తున్నారు.

**పాలాభిషేకాలు.. దిష్టిబొమ్మల దహనం..**

సాధారణంగా కూల్చివేతలు జరిగినప్పుడు వ్యతిరేకత వస్తుంది. కానీ ఐలాపూర్‌లోని ఆనంద నగర్ కాలనీలో భిన్నంగా ఉంది. తమ ప్రాంతంలోని భూ బకాసురుల ఆగడాలు ఆగిపోతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి.. కబ్జాదారుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కోర్టు స్టేలు ఉన్నప్పటికీ చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలను కూల్చడం ద్వారా, చట్టం ఎవరికీ చుట్టం కాదని హైడ్రా స్పష్టం చేసింది.

**ఖాళీ భవనంలో అర్ధరాత్రి హైడ్రామా**

ఐలాపూర్ తండాలోని నివాసాలు, గ్రామంలో పేదలు కట్టుకున్న ఇండ్లను హైడ్రా టచ్ చేయలేదు. కేవలం కోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరించి నిర్మించిన లాయర్ ముఖీం గెస్ట్‌హౌస్, అతని సోదరుడు అజీమ్ నిర్మించిన 6 అంతస్తుల భారీ అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేసింది. ఆక్రమణదారులు కూల్చివేతలను అడ్డుకోవడానికి చివరి నిమిషంలోనూ నాటకీయ పరిణామాలను తెరపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ఖాళీగా ఉన్న 6 అంతస్తుల భవనంలోకి అర్ధరాత్రి కొందరిని పంపి.. వారు అక్కడ నివసిస్తున్నట్లు కలరింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. హైడ్రా అధికారులు ఈ వ్యూహాన్ని పసిగట్టి, వారిని ఖాళీ చేయించి మరీ కూల్చివేతలు పూర్తి చేశారు.

# మోదీ, రాహుల్ సంభాషణ..

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

**మొదటిపేజీ తరువాయి**

కానీ సెలవుల్లోనూ వారి ఇంటికే రేషన్ పంపే డ్రై రేషన్ కార్యక్రమాన్ని తొలిసారిగా ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సెలవుల్లో పౌష్టికాహార లోపానికి గురికాకుండా చూడటమే ఈ పథకం లక్ష్యం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లోని 51 కరువు మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిక చేసిన కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) ఉన్నత పాఠశాల స్థాయి (6-9 తరగతులు) విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి సెలవుల కాలానికి సరిపడా కింది వస్తువులను పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల పిల్లలకు 4 కిలోలు, ఉన్నత పాఠశాల పిల్లలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తారు. ఒక్కో విద్యార్థికి 35 కోడిగుడ్లు, పోషకాల కోసం 21 చిక్కీలు ఇస్తారు. సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రుల ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా క్షిఖ ధ్రువీకరణ ద్వారానే సరుకులు అందజేస్తారు. పంపిణీ పూర్తయిన వెంటనే ఆ వివరాలను ప్రభుత్వం కేటాయించిన మొబైల్ యాప్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ పక్రియను నేరుగా పర్యవేక్షిస్తారు. సెలవుల్లోనూ విద్యార్థుల ఆరోగ్యం, పోషణ బాధ్యతను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం వేలమంది విద్యార్థుల కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తోంది.

# మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

**మొదటిపేజీ తరువాయి**

ఆయన బెంగాల్‌లో బెంగాలీయులు మైనార్టీలుగా మారుతున్నారని చెప్పారు. దీనిని తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. అందుకే యుసిసిని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకునే బిజెపి మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని పొందు పరిచినట్లు చెప్పారు. బెంగాల్‌లోని ప్రస్తుత టిఎంసి ప్రభుత్వం,. దాని అధినేత మమతా బెనర్జీ చొరబాటు దారుల మద్దతుపై ఆధారపడుతున్నారని ఆయన అన్నారు. అటువంటి వారందరిని గుర్తించి వెనక్కి పంపివేస్తామని అన్నారు. 'మహా జంగిల్ రాజ్' పాలనకు ముగింపు పలకడానికే యుసిసి అంశాన్ని మ్యానిఫెస్టోలో కూడా చేర్చామని, తృణమూల పాలన అంతానికి అది ఒక రోడ్‌మ్యాప్ అని చెప్పారు. మమత బెనర్జీ తన పాత నినాదం 'మా-మాటి-మానుష్'ను విడిచిపెట్టేశారని, చొరబాటు దారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వేగంగా జనాభా పెరుగడమే దీనికి నిదర్శనమని చెప్పారను.

# జెఇఇ మెయిన్ తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల



**న్యూఢిల్లీ :ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** :దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జెఇఇ మెయిన్ (2026) తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదలైంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. తాజాగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఏ) పేపర్-1 పరీక్షకు సంబంధించిన ప్రొవిజినల్ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను శనివారం రాత్రి విడుదల చేసింది. ఈ కీపై ఈ నెల 13వ తేదీ రాత్రి 11:50 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఈ అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది 'కీ'తో పాటు అభ్యర్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకొని ఫైనల్ ర్యాంకులను ప్రకటించనుంది. ఈ ఏడాది జెఇఇ మెయిన్ తుది విడత పరీక్షలకు దాదాపు 11.23 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 11.06 లక్షల మంది పేపర్ -1 (బిఇ/బిటెక్) పరీక్ష రాయగా.. దాదాపు 55 వేల మంది పేపర్-2 (బిఆర్‌కె, బి ప్లానింగ్) పరీక్షకు హాజరయ్యారు. జెఇఇ మెయిన్ పేపర్-1 ఫలితాలను ఈ నెల 20 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఇటీవల ఎన్‌టిఏ ఓ ప్రకటనలో తెలిపింది.

# ఎప్పుడు ఎన్నికలొచ్చనా..అవి కెసిఆర్ ఎన్నికలే

**మొదటిపేజీ తరువాయి**



పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు.

మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగోట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 12 ఏప్రిల్ 2026

# పట్టణంలో ని 7వ వార్డులో ఎన్ సి డి హెల్త్ క్యాంపు

## ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అగ్గునూర్ బసవేశ్వర్, కౌన్సిలర్ ప్రవీణ్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 7వ వార్డు ఈశ్వర కాలనీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో ఎమ్,ఎల్,హెచ్,పి.వైద్యాధికారి డాక్టర్ సాదిక్ అహ్మద్ 7వ వార్డు ప్రజలకు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంపులో చైర్మన్ అగునూరు బసవేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును 7వ వార్డు ప్రజలందరూ కూడా ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ అందరికీ బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు ఫ్రీగా చేసి,వచ్చిన వారందరికీ కావాల్సిన యొక్క మందులు ఫ్రీగా అందిస్తారని తెలియజేశారు.ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము నడిపిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా. పట్టణంలోని 7వ వార్డు ఈశ్వర్ కాలనీలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఇందులో అందరూ బీపీ పరీక్షలు,షుగర్ పరీక్షలు చేసుకుని మందులు తీసుకోగలరని చెప్పారు.శనివారం రోజు 73 మందికి మెడికల్ చెకప్ లు చేశామని హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ తెలియజేశారు.
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ హెల్త్ వీక్ లో భాగంగా శనివారం రోజు డ్రగ్ అబ్యూస్ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి అని,

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి**

అంటే మత్తు పదార్థాలను వైద్య సలహా లేకుండా,తరచుగాఅధిక మోతాదులో వాడటం,ఇది శరీరానికి,మనసుకు,కుటుంబానికి తీవ్రం నష్టం కలిగిస్తుందని జె.శ్రీనివాసులు చెప్తారు.ఈరోజుల్లో యువత గంజాయికి,అఫీష్కి హెరాయిన్,బ్రౌన్ షుగర్,కొకైన్ లకు అలవాటు పడుతున్నారు. డ్రగ్స్ కి అలవాటు పడిన వాళ్ళ లక్షణాలు ప్రవర్తన లో ఆకస్మిక మార్పు,కోపం, అబద్ధాలు చెప్పడం,ఒంటరిగా ఉండడం,చదువుపై శ్రద్ధ తగ్గడం, డబ్బులు దొంగతనం చేయడం, మరియు శారీరక లక్షణంలో కళ్ళు ఎర్రబడడం,బరువు తగ్గడం,నిద్ర సరిగా లేకపోవడం,ముక్క నుండీ రక్తం కారడం,స్నేహితులకు దూరంగా ఉండడం,రహస్యంగా ఫోన్లో మాట్లాడడం , జరుగుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు చెప్పారు.డ్రగ్స్ వలన మెదడుపై ప్రభావము, జ్ఞాపక శక్తి తగ్గించడం,డిప్రెషన్ లోకి పోవడం,ఆందోళన చెందడం,సైకో గా మారడం, జరుగుతుందని తెలియజేశారు. డ్రగ్స్ ని వాడటం వలన గుండె, లివరు,కిడ్నీలు తీవ్రంగా దెబ్బతింటాయని కూడా చెప్పారు. డ్రగ్స్ వాడిన వారిలో, వ్యాధినిరోధక శక్తి తగ్గి వివిధ రకాల ఒక రోగాలు అన్నీ కూడా అటాక్ అవుతాయని చెప్పారు.నివారణ చర్యలు..చెడు స్నేహితులకు దూరంగా ఉండటం,ఒత్తిడికి లొంగకుండా ఉండడం,మంచి అలవాట్లు అనగా క్రీడలు,యోగ , హాబీలతో బిజీగా ఉండడం,దర్సు వాడని వారితో మంచి స్నేహం చేయడం,కుటుంబ సభ్యులతో , తల్లిదండ్రులతో,టీచర్లతో తమ విషయాలు చెప్పి చర్చించుకోవడం అంటివి చేయాలని అని హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి. డాక్టర్ సాదిక్ అహ్మద్, హెల్త్ ఎజుకేటర్ జె శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్,స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్,కౌన్సిలర్ పెంటయ్య,మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్,ఏ.ఎన్.ఎమ్ రామదేవి,ఆశాలో మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతి రావు పూలే

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సవాలు చేసి, కుల అడ్డంకులను బద్దలుకొట్టి, "నిస్సహాయుల గళం"గా మారి మహిళల హక్కులు, అణగారిన వర్గాల విద్య, సామాజిక సమానత్వం కోసం ఉద్యమాలకు నాయకత్వం వహించి, వారికీ సాధికారత కల్పించిన గొప్ప మార్గదర్శక భారతీయ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే అని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం దార్శనిక సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ నేతలు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎం.నరసింహ మాట్లాడుతూ, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం అనేక పోరాటాలు చేసిన మహాత్మా జ్యోతి రావు భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శిగా




నిలిచినా గొప్ప సామాజిక విప్లవ పితామహుడని కొనియాడారు. ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ, వైదిక ఆచారాలను, బ్రాహ్మణులు, పూజారుల ఆధిపత్యాన్ని వ్యతరేకిస్తు అణగారిన వర్గాల సాధికారతకు విద్య అనేది సాధనమని నొక్కి చెప్పిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని తెలిపారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ తన గురువుగా జ్యోతి రావు పూలే ను గుర్తించి అయన భావజాలం, సూత్రాల నుండి గణనీయమైన స్ఫూర్తిని పొందారని గుర్తు చేసారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఆర్.బాలకృష్ణ, ఏఐటీయూసీ నేతలు చెట్టుకింది శ్రీనివాస్,రమేష్, జంగయ్య,మల్లేష్, కాశాయ్య, ఐలయ్య, వెంకటేష్,మురళి, ఏఐవైఎఫ్ నేతలు కాంపల్లి కళ్యాణ్, భాను,సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# జి జే మల్టీక్లేవ్ ప్రైవేట్ కంపెనీ మాకొద్దు బాబోయ్

## ఏకమై పోరాడుదాం మన గ్రామాలను కాపాడుకుందాం

## ఈదులపల్లి గ్రామ సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ డిమాండ్







**షాద్ నగర్,(ప్రజావినికిడి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో ఈ కంపెనీ మాకొద్దు బాబోయ్ అంటూ ఈదులపల్లి గ్రామ సర్పంచ్గా,నా గ్రామ ప్రజల ఆరోగ్యం,భవిష్యత్తు కోసం నేను ఈ డిమాండ్ చేస్తున్నాను.
గ్రామ శివారులోని ఉన్న జి.జె. మల్టిక్లేవ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బయో–మెడికల్ వేస్ట్ కంపెనీని వెంటనే మూసివేయాలి.
"మాజీ నాయకుల తప్పిదం"ఇంతకుముందు ఉన్న మాజీ రాజకీయ నాయకుల స్వార్థం వల్లనే ఈ కంపెనీ మ ఊరిలోకి వచ్చింది.ఆనాటి తప్పిదానికి ఈరోజు మా పరిసర ఐదు గ్రామాల ప్రజలు దుస్థితిని అనుభవిస్తున్నారుఆ దుస్థితి మాకు వద్దు.


**"విషపు గాలులు రేయింబవళ్లు"**
ఈ కంపెనీ పొగ గొట్టాల నుండి 24 గంటలూ వస్తున్న నల్లటి విషపు పొగతో మా ప్రజలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు.
క్యాన్సర్ కోరల్లో 5 గ్రామాలు..ఈ కాలుష్యం వల్ల ఒక్క ఈదులపల్లి గ్రామమే కాకుండా, చుట్టుపక్కల ఉన్న 5గ్రామాల ప్రజలు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నారు.

**పశువుల మరణాలు:**
ఇంతకుముందు ఈ విష వాయువులు పీల్చి మా పశువులు,మూగజీవాలు చనిపోయిన ఘటనలు కోకొల్లలు.

**"సర్పంచ్గా నా తీర్మానం"**
మా ప్రజల ఉసురు పోసుకుంటున్న ఈ కంపెనీ మాకొద్దు బాబోయ్ అంటూ
ఐదు గ్రామాల ప్రజలారా ఇది రాజకీయ సమస్య కాదు.. మన ప్రాణాల సమస్య. మాజీ నాయకులు చేసిన తప్పును సరిదిద్దుకుందాం.పార్టీలకు అతీతంగా మనమంతా ఏకమై,ఈ కంపెనీని మన గడ్డ మీద నుండి తరిమికొడదాం.
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు, ప్రభుత్వానికి నా డిమాండ్ ఒక్కటే వెంటనే ఈ కంపెనీని మూసివేసి మా 5 గ్రామాల ప్రజలను కాపాడాలంటూ గ్రామ సర్పంచ్ సులోచన గణేష్ పత్రిక ముఖంగా కోరారు.

# న్యాయవాదుల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా..

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**న్యాయవాదుల అభివృద్ధికి,న్యాయవాదుల సంక్షేమానికి,షాద్ నగర్ పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నవీన్ రెడ్డి అన్నారు.న్యాయవాద బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బీరంగూడ జగన్మోహన్ రెడ్డి నూతన కమిటీ సభ్యులతో కలిసి శనివారం రోజు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసమూర్తి,సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్,క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి శంకర్, పెబ్బే శ్రీశైలం,విజయ్ కుమార్ గౌడ్,నర్సింలు,నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు పూలే

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**




గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ అన్నారు. హైదరాబాద్ ఆప్ రాష్ట్ర కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గొప్ప సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, మహిళా విద్య కోసం పునాదులు వేసిన వారి ఆశయాలే ఆమ్ ఆద్మీ పార్టీకి మార్గదర్శకాలన్నారు.సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి కూడా నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందాలన్నదే వారి సంకల్పమన్నారు. ఆ కలను నిజం చేసేందుకు కేజ్రీవాల్ నాయకత్వంలో ఆప్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తోందిని పేర్కొన్నారు.విద్య ద్వారానే బహుజన జాతుల అభివృద్ధి సాధ్యమని నమ్మిన పూలే స్ఫూర్తితో తెలంగాణలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం 'ఆప్' పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు మామిడి శెట్టి శివాజీ,కొడంగల్ శ్రీనివాస్,రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా పూలే

**అంబర్ పేట్, (ప్రజావినికిడి):**
కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా పూలే అని తెలంగాణ జనసమితి స్టేట్ బీసీ కన్వీనర్ జశ్వంత్ అన్నారు. 199వ జయంతి సందర్భంగా అంబర్పేట్లోని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చి, అణగారిన వర్గాల కోసం విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన పూలే వారి ఆశయాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కుల వివక్ష నిర్మూలన, సమానత్వ సాధనలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శనమని తెలిపారు. యువత ఆయన సిద్ధాంతాలను అనుసరించి సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాషా,సాయి, మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూలే 199వ జయంతి



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్భంగా హిమాయత్నగర్ వై-జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని హిమాయత్నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు మాధవి నేతృత్వంలో బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి వెంకట్ స్వామి, నగర ఉపాధ్యక్షుడు ప్రసాద్,నగర కార్యదర్శి నర్సింగ్ ముదిరాజ్, శ్రవణ్ యాదవ్ పాల్గొని మహాత్మ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మోతె సభతో సత్తా చాటుతాం

## రేవంత్ కళ్లు తెరిపిస్తాం అన్న కొప్పుల

## స్థలపరిశీలన చేసిన నేతలు

**జగిత్యాల,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**మోతె సభతో బిఆర్ఎస్ సత్తా చాటుతామని, రేవంత్ కళ్లు తెరిపిస్తామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మోతెలో స్థలాన్ని సందర్శించిన సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. రెండేళ్లలోనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటినీ కూడా నెరవేర్చలేదన్నారు. జగిత్యాల సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సభా ఏర్పాట్ల కోసం మోతె రోడ్డు పక్కన గల స్థలాన్ని జీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ, విద్యాసాగర్‌రావు, పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. జగిత్యాల సభను భారీగా నిర్వహించనున్నట్లు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని, లక్ష మందితో సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోక బాపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కమిషనర్ తీరుతో మనస్తాపం

## ఉద్యోగానికి రాజీనామా చేసిన డిప్యూటికమిషనర్

**నిజామాబాద్,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
జిల్లా ఎక్సైజ్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మధ్య వివాదం తీవ్ర కలకలం రేపుతోంది. ఎక్సైజ్ కమిషనర్ తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దూషిస్తున్నారని డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆరోపించారు. తన 30 ఏళ్ల సేవలను వదులుకుంటూ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటించారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలతో మనస్తాపం చెంది, ఆస్పత్రి పాలైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ కమిషనర్ మాటలు, వేధింపులు తట్టుకోలేకే ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. బదిలీల్లో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. లోయర్ క్యాడర్ ఉద్యోగుల ముందు కమిషనర్ ఇష్టానుసారం మాట్లాడడం బాధ కలిగించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మాభిమానాన్ని చంపుకొని ఉద్యోగం చెయ్యలేనంటూ ప్రభుత్వానికి డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి లేఖ సైతం రాశారు.

--------------

# టాయ్‌లెట్‌లో పసిపాపను వదిలేసిన మహిళ

## దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**విజయవాడ,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి)::**విజయవాడలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. తనతో పాటు ఓ పసిబిడ్డను ఓ మహిళ తీసుకుని వచ్చి పబ్లిక్ టాయిలెట్‌లో వదిలి వెళ్లడం అందరినీ కలిచివేస్తోంది. నగరంలోని కృష్ణలంక ప్రాంతంలో అత్యంత దారుణమైన ఘటన వెలుగు చూసింది. ముక్కుపచ్చలారని ఓ పసిబిడ్డను ఆ మహిళ పబ్లిక్ టాయిలెట్‌లో వదిలివేసి వెళ్లింది. బాత్‌రూమ్ లోపల పసిపాపను కింద పడుకోబెట్టి, ఎవరికీ కనిపించకుండా బకెట్‌ను అడ్డుగా పెట్టి ఆమె అక్కడి నుంచి పరారైంది. కాసేపటి తర్వాత టాయిలెట్‌ను శుభ్రం చేయడానికి వెళ్లిన శానిటరీ సిబ్బంది, పాప ఏడుపు విని గమనించగా ఈ విషయం బయటపడింది. సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాపను మెరుగైన వైద్యం కోసం పాత ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు సమాచారం. కృష్ణలంక పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, సదరు మహిళను తీసుకువచ్చిన ఆటోను పోలీసులు గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆమె ఆటో ఎక్కడ ఎక్కింది, ఎక్కడ దిగిందనే వివరాలు తెలిశాయి. పాపను వదిలేసిన అనంతరం ఆ మహిళ నేరుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లి, అక్కడ ఓ రైలు ఎక్కి పారిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు


## కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

## టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ములుగుఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# భారతీయ జనతా పార్టీ శిక్షణ తరగతులు





**వాజేడు,(ప్రజావినికిడి):**వాజేడు మండలంలోని హరిత రిసార్ట్ లో చర్ల వెంకటాపురం వాజేడు మూడు మండలాల కు భారతీయ జనతా పార్టీ 10,11 తేదీలలో జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ క్లాసులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ శిక్షణ తరగతులు ప్రారంభించారు, ములుగు బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త క్రమశిక్షణలో పద్ధతిలో పార్టీ అనుసరించిన పద్ధతి ప్రకారంగా నడుచుకోవాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ,, భారతీయ జనతా పార్టీ పరిణామం మూడు దశలుగా ఉంటుందని మొదటి దశ 1951 నుండి 1977 భారతీయ జనసంఘకాలం రెండవ దశ 1980 2024 సంకిన శకం జాతీయ అంగీకారం మూడవ దశ 1986 -1992 బిజెపి విస్తరణ మూడో దశలో 2004 -2014 ప్రతిపక్షంలో పాత్ర బిజెపి నిర్మాత్మక ప్రతిపక్షంగా ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంచింది, 2014 సంపూర్ణ మెజార్టీతో నరేంద్ర మోడీ నేతృత్వంలో ని బిజెపి 282 సీట్లు గెలిచి సంపూర్ణ మెజార్టీ సాధించింది,అని ఆయన తెలియజేశారు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, కార్య విస్తరణ ప్రణాళిక గురించి డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, పని స్థాయిని బట్టి మండలం జిల్లా రాష్ట్ర మొదలైనవి నిర్ణీత బృందం సమావేశంలో ప్రణాళికలను రూపొందించాలని మీ భౌగోళిక ప్రాంతం సామాజిక సమీకరణ ఆధారంగా మీ పనిలో ఎక్కడ ఖాళీ ఉందో గుర్తుంచుకోవాలని జాతీయ స్థాయి నుంచి బూతు స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంతోపాటు ఒక క్రమ పద్ధతిలో ప్రజల మద్దతు పొందగలగాలని ఆయన క్లుప్తంగా వివరించారు, మండల సీనియర్ నాయకులు కందుల రామ్ కిషోర్ ఈ కార్యక్రమం దగ్గరుండి పర్యవేక్షించాడు, వచ్చిన పార్టీ నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు మహిళా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అల్పాహారం భోజనం సమకూర్చారు.ఈ కార్యక్రమంలో చర్ల వెంకటాపురం మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్, రమేష్, ఏడ్జెల్లపల్లి సర్పంచ్ అట్టం మమత,సాగి సీతారామరాజు, బలరాం,యాలం సుబ్బయ్య, సాయి,పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళా లు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త

# సామాజిక విప్లవ మూర్తి జ్యోతిబాపూలే..

### షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

### టీజీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లో ఘనంగా సామాజిక విప్లవమూర్తి జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు

### హాజరైన ప్రజా,ఉద్యోగ,బీసీ సంఘాలు - జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళి

### హాజరైన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,తదితర కౌన్సిలర్






**షాద్ నగర్,(ప్రజావినికిడి);**కుల వ్యవస్థ విష వృక్షాన్ని సమూలంగా తుంచి వేయడానికి మహోన్నత ఉద్యమం నడిపి భావితరాలకు ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన సాంఘిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజంలో స్వార్థాన్ని విడనాడాలని
షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
పిలుపునిచ్చారు.తెలంగాణ జేఏసీ షాద్ నగర్ (టీజీ జేఏసీ) చైర్మన్ జనార్ధన్, కన్వీనర్ నక్క బాలరాజ్, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్,సామాజిక నేత బాదేపల్లి సిద్ధార్థ తదితరులు ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలలో బీసీ జనసేన,తదితర ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతి వేడుక సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,
నేటి సమాజంలో స్వార్థ చింతన ఎక్కువైందని దానిని పక్కన పెట్టాలని సమాజం కోసం సమయం కేటాయించాలని అన్నారు.రాజకీయాలు కుర్చీలో కొట్లాట కోసం సొంత ప్రయోజనాలే తప్ప రాజకీయ నాయకులకు సమాజం గురించి పట్టడం లేదని ఇందులో అందరూ నాయకులు భాగస్వాములేనని దెప్పి పొడిచారు.అనడు మహాత్మా జ్యోతిబాపూలే దంపతులు సమాజం కోసం ముందుకు రాకపోతే విద్యావ్యవస్థ ఏమయ్యేదని ప్రశ్నించారు.

### జ్యోతిబాపూలే ఆశయాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

జ్యోతిబాపూలే ఆశయాలతో ఆదర్శాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా ప్రక్షాళనలో భాగంగా ఎన్నో విప్లవత్మక మార్పులు తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. యూనివర్సిటీలకు తీసిపోకుండా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తెలంగాణ వ్యాప్తంగా వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు.సాంకేతిక విద్యపై దృష్టి పెట్టి ఎటిసి సెంటర్లు అత్యాధునికంగా నిర్మిస్తున్నామని, మొగలిగిద్దలాంటి చారిత్రాత్మక పాఠశాల పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు.
గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని కానీ పూలే లాంటి మహనీయుల ఆశయాలతో నేడు తెలంగాణలో విద్యకు పెద్దపీట వేశామని గుర్తు చేశారు.ఇప్పుడు విద్యార్థులకు అల్పాహార ఏర్పాటు కూడా చేయబోతున్నామని,కాస్మోటిక్ చార్జీలను పెంచామని, ఉపాధ్యాయులకు పారదర్శక ప్రీతిలో బదిలీలు జరిపామని విద్యా ప్రక్షాళనలలో భాగంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అనంతరం టీజేఏసీ చైర్మన్ జనార్ధన్,బాధేపల్లి సిద్ధార్థ, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్,చైర్మన్ నక్క బాలరాజు యాదవ్ తదితరులు మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్,పట్టణ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు కుప్పునూరి ప్రవీణ్,కళ్యాణ్ కార్ దిలీప్, మురళీమోహన్ అప్పి, నాయకులు డంగు శ్రీనివాస్,ముబారక్ అలీఖాన్, సుజీవన్,ట్రెజరర్ గొర్ల రాము,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు గౌడ్,జంగారి రవి,కృష్ణయ్య,సురేష్, బాలరాజు,జంగయ్య,గిరిజన నాయకుడు శీను నాయక్, యువసత్తా లక్ష్మణ్,రామారావు, బెన్నూరి రమేష్, మాదారం నరసింహులు, రవీంద్రనాథ్,ఆర్టీసీ అర్జున్, నర్సింలు,సాములయ్య,కాశన్న, క్రాంతి కుమార్,బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప,జిల్లా నాయకురాలు జలజ,అధికార ప్రతినిధి స్రవంతి రాజ్,జమాల్పూర్ చందులాల్, అనురాధ,రాధమ్మ,పుష్ప, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో భారీష్ పూజల ముఠా గుట్టురట్టు..


### ఇద్దరు నిందితుల అరెస్ట్

### నిందితుల నుండి రూ. 6 లక్షల నగదు,స్కోడా కారు స్వాధీనం

### అమాయకులే లక్ష్యంగా రూ.9 లక్షల దోపిడీ.. కేసు ఛేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఏసీపీ లక్ష్మీనారాయణ





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని షాద్ నగర్ పట్టణంలో గుప్తనిధులు,భారీష్ పూజల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి,దోచుకుంటున్న అంతర్ జిల్లా ముఠాను షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుల వద్ద నుండి రూ.6 లక్షల నగదుతో పాటు ఒక కారు,రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన మక్బూల్ బాషా అనే మెకానిక్‌కు కోటేశ్వరరావు అనే వ్యక్తి పరిచయమయ్యాడు.భారీష్ పూజల ద్వారా 10 లక్షల రూపాయలను 30 లక్షలుగా మార్చవచ్చని నమ్మించిన నిందితులు,అతడిని షాద్‌నగర్ రమ్మని పిలిచారు.వారి మాటలు నమ్మిన బాషా,ఈ నెల 2వ తేదీన తన స్నేహితులతో కలిసి రూ. 9 లక్షల నగదుతో షాద్‌నగర్ చేరుకున్నారు.

### సీఎస్కే కాలనీలోనిశీ విల్లాలో బంధించి దోపిడీ:

నిందితులు బాషాను పట్టణంలోని సి.ఎస్.కె విల్లాస్ వద్దకు తీసుకెళ్లారు.అక్కడ పూజల పేరుతో నమ్మించి,బాషా వద్ద ఉన్న రూ. 9 లక్షల నగదును చూశారు. సరిగ్గా అదే సమయంలో ముఖాలకు మాస్కులు ధరించిన మరో నలుగురు వ్యక్తులు వచ్చి బాషాను మారణాయుధాలతో బెదిరించారు.చంపేస్తామని బయభ్రాంతులకు గురిచేసి నగదు బ్యాగును లాక్కొని,బాధితులను విల్లాలో బంధించి నిందితులంతా పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు.ఫ్యూచర్ సిటీ కమిషనర్ కె. సుధీర్ బాబు,డిసిపి సి.హెచ్ శిరీష,ఎసిపి ఎస్.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో విచారణ ప్రారంభించారు.రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు,దర్యాప్తు అధికారి సీతారాం నేతృత్వంలోని క్రైమ్ టీం సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించింది. శనివారం నిందితులైన కనకవల్లి బ్రహ్మయ్య అలియాస్ అన్నారెడ్డి (మల్కాజిగిరి),తోడపునూరి మహేష్ అలియాస్ మధుసూదన్ రెడ్డి (కామారెడ్డి)లను పోలీసులు అరెస్ట్ చేశారు.వీరి వద్ద నుండి రూ.6 లక్షల నగదు,ఒక స్కోడ కారు,రెండు ఖరీదైన సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పరారీలో ఉన్న రవి గ్యాంగ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.చాకచక్యంగా కేసును ఛేదించిన క్రైమ్ డిఎస్సై శివారెడ్డి,ఎస్సై శ్రీకాంత్,హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్,బాల్ రాజ్, పిసిలు మోహన్,కరుణాకర్, జాకీర్,రాజు,సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు. వీరికి రివార్డులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి పూలే

### -నల్గొండ డిసిసి ప్రెసిడెంట్ కైలాష్ నేత



**నల్గొండ ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్త్వవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతి రావు పూలే గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అనంతరం నల్గొండ క్లాక్ టవర్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

### 16మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు



**సూర్యాపేట, ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో 16 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ నిద్ర మత్తులోనే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు అంటున్నారు.

# 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

### ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై చైతన్యం: డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**



రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు డీజీపీ తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు

# టోల్‌గేట్ వద్ద ప్రమాదం

### కారుపైపడ్డ భారీ కాంక్రీట్ మిక్సర్




**విజయవాడ,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళుతున్న బీఎండబ్ల్యూ కారు టోల్‌గేట్ దాటుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ కాంక్రీట్ రెడీమిక్సర్ లారీ అదుపుతప్పి కారుపై బోల్తా పడింది. లారీ బరువుకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న ప్రయాణికులు లోపలే మరణించినట్లు సమచారం. ప్రస్తుతం జేసీబీ సహాయంతో లారీని పక్కకు తొలగించి, కారులో చిక్కుకుపోయిన బాధితులను బయటకు తీసేందుకు అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

**ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి**
**ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి**
**కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'**
**శిక్షణ్వా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు**





**అమరావతి ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి




**విశాఖపట్నంఏప్రిల్ 11 (ప్రజావినికిడి):** చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

**లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక**
**అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్**



**హైదరాబాద్,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ంఖఙ ÷లను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఈ సారి వర్షాలు తక్కువే

### జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం

**హైదరాబాద్,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !





**ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ఈరాజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

## మా పోరాటం వల్లనే రైల్వేజోన్ వచ్చింది

### శిక్ష కేసును హైకోర్టులో సవాల్ చేస్తా: గుడివాడ



**విశాఖపట్టణం,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
అప్పట్లో రైల్వేజోన్ కోసం పోరాటం చేయడం వల్లే ఇప్పుడు విశాఖకు జోన్ వచ్చిందని వైకాపా నాయకుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు.విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ కేటాయించాలని కోరుతూ 2016 ఏప్రిల్‌లో అమర్‌నాథ్ ఆందోళనలు నిర్వహించారు. స్థానిక జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఈ ఘటనపై అప్పట్లో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో గుడివాడకు ఆరు నెలల జైలుశిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ.. విశాఖపట్నంలోని రెండో అదనపు ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి వరలక్ష్మి తీర్పు ఇచ్చారు. విచారణ పూర్తవడంతో, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి మాజీ మంత్రికి శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. దిగువ న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై హైకోర్టులో అప్పీలుకు వెళ్తానని అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఇది ప్రజల కోసం చేసిన పోరాటమని అన్నారు.

## న్యాయవాదికి బెదరింపులు

### గాయని మంగ్లీ తదితరులపై కేసు

**హైదరాబాద్‌ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరియు మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరపున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ పోలీసుల వద్ద రక్షణ కోరారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, మంగ్లీ, శివ, వేణు ఊడుగుల మరియు ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.వరుస హిట్ పాటలతో కెరీర్‌లో దూసుకుపోతున్న మంగ్లీపై ఈ తరహా ఆరోపణలు రావడం సినీ, సంగీత రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో నిజానిజాలు ఏవో దర్యాప్తులో తేలాల్సి ఉంది. కాగా, తన పాటలతో మంచి ఫేమ్ అందిపుచ్చుకున్న మంగ్లీ వివాదాలతో ఇమేజ్ బ్యాడ్ చేసుకుంటుంది.

## బాలిక హత్యపై చంద్రబాబు సీరియస్

### ఉన్మాదులను వదిలిపెట్టేది లేదని హెచ్చరిక

**అమరావతి,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
కడప జిల్లాలో జరిగిన దారుణ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి విషయాల్లో నిందితులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. ఖాజీపేట ప్రాంతంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్య ఘటనపై సీఎం సీరియస్ అయ్యారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆడబిడ్డల భద్రత విషయం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.కడప జిల్లా ఖాజీపేటలో రామకీర్తనను(17) వెంకటేశ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. కొంత కాలంగా ప్రేమించాలంటూ బాలికను వేధింపులకు గురిచేశాడు వెంకటేష్. అందుకు బాలిక నిరాకరించడంతో కోపంతో ఊగిపోయిన ప్రేమోన్మాది.. శుక్రవారం బాలిక ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో ఆమె ఒంటిరిగా ఉంది. దీంతో తనను ప్రేమించాలని బలవంతం చేశాడు వెంకటేశ్. అందుకు కీర్తన నిరాకరించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలిక గొంతు కోశాడు ఉన్మాది. పొలం పనులకు వెళ్లిన తల్లిదండ్రులు తిరిగి వచ్చి చూడగా కూతురు రక్తపుమడుగులో పడి ఉంది. దీంతో హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో బాలిక చనిపోయింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## పోలీసుల నుంచి పారిపోయే యత్నం

### కాల్పుల్లో నిందితుడు వెంకటేశ్ కాలుకు గాయాలు

**కడప,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**



ఖాజీపేట విద్యార్థిని రామకీర్తనను చంపిన ప్రేమోన్మాది వెంకటేష్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. నిందితుడిని మైదుకూరు నుంచి తీసుకెళుతుండగా.. బాసాపురం చెక్‌పోస్ట్ దగ్గర పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అడ్డుకోవటంతో వారిపై దాడి చేశాడు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే సీఐ వంశీధర్ నిందితుడిపై కాల్పులు జరిపారు. దీంతో నిందితుడి కాలికి గాయం అయింది. పోలీసులు అతడిని కడప రిమ్స్‌కు తరలించారు. కడప జిల్లాలోని ఖాజీపేట మండలం ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్ అనే యువకుడు, అదే మండలం ఖాజీపేట అగ్రహారానికి చెందిన రామకీర్తనను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసేవాడు. ఇందుకు బాలిక నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అక్కడికి వెళ్లాడు. పెళ్లి చేసుకోమంటూ ఒత్తిడి తెచ్చాడు. బాలిక ఇందుకు ఒప్పుకోకపోవటంతో ఆగ్రహానికి గురయ్యాడు. వెంటతెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడికి దిగాడు. బాలిక గొంతు కోసి అక్కడినుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి శ్రీనివాసులు హుటాహుటిన ఇంటికి వెళ్లాడు. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆమెను చేతులతో మోసుకొని వాహనంలోకి చేర్చాడు. కూతురిని కడప రిమ్స్‌కు తరలించే ప్రయత్నం చేశాడు. కొనఊపిరితో ఉన్న బాలిక వెంకటేశ్‌తో పాటు ప్రవీణ్ అనే వ్యక్తి పేరును తండ్రికి చెప్పింది. మార్గం మధ్యలో చెన్నూరు వద్ద ప్రాణాలు కోల్పోయింది.

## చరిత్ర సృష్టించి విజయవంతంగా భూమికి చేరిన 'ఆర్టెమిస్-2'

**ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
అర్ధ శతాబ్దానికి పైగా నిరీక్షణకు తెరదించుతూ, మానవాళి మరో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ప్రయోగించిన ఆర్టెమిస్-2 యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న నలుగురు వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగొచ్చారు. వారి ఒరైన్ క్యాప్సూల్ 'ఇంటెగ్రిటీ' పసిఫిక్ మహా సముద్రంలో విజయవంతంగా స్ప్లాష్‌డౌన్ అయింది. కమాండర్ రీడ్ వైస్‌మన్, పైలట్ విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్‌లతో కూడిన ఈ బృందం దాదాపు 10 రోజుల పాటు చంద్రుడి చుట్టూ ప్రయాణించి తిరిగి వచ్చింది.భూ వాతావరణంలోకి ప్రవేశించే ఘట్టం అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ధ్వని వేగం కన్నా 33 రెట్లు అధిక వేగంతో క్యాప్సూల్ భూమి వైపు దూసుకొచ్చింది. అపోలో యాత్రల తర్వాత ఇంతటి వేగంతో వ్యోమనౌక భూమిని చేరడం ఇదే తొలిసారి. వాతావరణంలోకి ప్రవేశించాక, వేలాది డిగ్రీల ఉష్ణోగ్రత నుంచి క్యాప్సూల్‌ను రక్షించే హీట్ షీల్డ్ పనితీరుపైనే అందరి దృష్టి నిలిచింది. ఈ సమయంలో దాదాపు ఆరు నిమిషాల పాటు మిషన్ కంట్రోల్‌కు, వ్యోమగాములకు మధ్య కమ్యూనికేషన్ పూర్తిగా నిలిచిపోయింది. ఆ తర్వాత పారాచూట్లు తెరుచుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. శాన్ డియాగో తీరంలో సిద్ధంగా ఉన్న యూఎస్ఎస్ జాన్ పి. ముర్తా నౌక సిబ్బంది వ్యోమగాములను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

### కాల్పులవిరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**



యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

--------

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

**ఏప్రిల్ 11 (ప్రజావినికిడి):**
ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం.

భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా



నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది.

ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను (ూాత్అ-ూాషివంంాతీము ణవఅఋుశ్రీ - ూా2ాణ) పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ూా2ాణ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది.

ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది.

ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి. భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.



# అభిషేక్ శర్మ రికార్డు

## కేవలం 18 బంతుల్లో హాఫ్ సెంచరీ

**చండీఘర్,ఏప్రిల్11:** ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతున్నాయి. ఎస్ఆర్‌హెచ్ పవర్ హిట్టర్, అభిమానుల 'పులి' అభిషేక్ శర్మ వీర విధ్వంసం చేశాడు. పంజాబ్ బౌలర్లపై సిక్సర్లు, బౌండరీలతో విరుచుపడి కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. తన బ్యాటింగ్ పార్ట్‌నర్ ట్రావిస్ హెడ్(38)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 120 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీల్లో అభిషేక్ శర్మ అరుదైన రికార్డును నమోదు చేశాడు.పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఐదో ఓవర్లో విజయ్ కుమార్ వైశాఖ్ వేసిన నాలుగో బంతికి భారీ సిక్సర్ బాది అభిషేక్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో ఐపీఎల్ టోర్నీలో 20 కన్నా తక్కువ బంతుల్లో అత్యధిక సార్లు హాఫ్ సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా అరుదైన గుర్తింపు సాధించాడు.

గత ఐపీఎల్ సీజన్లలో అభిషేక్ ఇప్పటికే నాలుగుసార్లు వేగవంతమైన హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత నికోలస్ పూరన్ నిలిచాడు. ఐపీఎల్‌లో నాలుగుసార్లు 20 కంటే తక్కువ బంతుల్లో పూరన్ హాఫ్ సెంచరీలు సాధించాడు.

జేక్ ఫ్రేజర్, ట్రావిస్ హెడ్, వైభవ్ సూర్యవంశీ మూడుసార్లు 20 బంతుల్లోపే హాఫ్ సెంచరీ చేశారు. ఇక ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన అర్ధ శతకం రాజస్థాన్ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరు మీద ఉంది. 2023లో అతడు కోల్‌కతాపై కేవలం 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసిన విషయం తెలిసిందే.




# మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన సంజూ

## - శతకంతో చెలరేగిన శాంసన్

**చెన్నై,ఏప్రిల్11:**పొట్టి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ మళ్లీ ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో వరసగా మూడు మ్యాచుల్లో విఫలమైన సంజూ.. చెపాక్‌లో చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను సంబురాల్లో ముంచెత్తుతూ ఈ ఎడిషన్‌లో తొలి శతకం కొట్టేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సంజూ ముకేశ్ ఓవర్లో సింగిల్‌తో 26 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. పసుపు జెర్సీతో అతడికిదే మొదటి యాభై కావడంతో.. మనసు తేలికైనట్టుగా కనిపించాడు శాంసన్. కలల జట్టైన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున దుమ్మురేపాలనుకున్న సంజూ శాంసన్ ఎట్టకేలకు బ్యాట్ ఝులిపించాడు. ఐపీఎల్‌లో తొలిసారి సీఎస్కేకు ఆడుతూ.. మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన సంజూ శనివారం తన తడాఖా చూపించాడు. వరల్డ్‌కప్ ఫామ్‌ను అందుకుంటూ బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల భరతం పట్టాడు.

# వైభవ్ ఆటకు అంతా ఫిదా కావాల్సిందే

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:**గతేడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ ఆట చూశాక.. ఏదో గాలివాటం ప్రదర్శన అంటూ కొట్టిపడేసినవారూ లేకపోలేదు. కానీ దేశవాళీతోపాటు అండర్-19 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో వైభవ్ ప్రదర్శన అద్భుతమనే చెప్పాలి. సరేలే.. అక్కడున్నవారంతా వైభవ్ మాదిరిగా పిల్లలే కదా అని కామెంట్లూ వచ్చాయి. ఎప్పుడైతే ఐపీఎల్ 2026 సీజన్‌లో అడుగుపెట్టాడో.. ఇక్కడ చూపించమనండి అతడి సత్తా ఏంటో అని సోషల్ మీడియాలో సవాళ్లు విసిరారు. ఇప్పటికి రాజస్థాన్ నాలుగు మ్యాచులు ఆడింది. అన్నింటా విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పరుగుల జోరు మొదలుపెట్టిన వైభవ్.. మ్యాట్ హెన్రీ వంటి అగ్రశ్రేణి బౌలర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇక గుజరాత్‌తో అయితే సిరాజ్, రబాడ, ప్రసిద్ధ్‌కృష్ణనూ వదల్లేదు. వీరంతా ఒకెత్తు అయితే.. ముంబయితో మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా వేసిన తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు వైభవ్. అరే.. బాబూ వాళ్లేమీ గల్లీ బౌలర్లు కాదు.. ప్రపంచంలోనే టాప్ బౌలర్లు.. అలాంటివారికి కాస్త రెస్పెక్ట్ ఇవ్వు అనే ఫ్యాన్స్‌కు తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు ఈ 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. ఇక జోష్ హేజిల్ వుడ్, భువనేశ్వర్ కుమార్ సంగతి సరేసరి. వారికీ చుక్కలు చూపించాడు. ఈ సీజన్‌లో 266 స్ట్రైక్‌రేట్‌తో నాలుగు మ్యాచుల్లో 200 పరుగులు రాబట్టాడు.






# సన్‌రైజర్స్ ఖాతాలో మరో ఓటమి

**చండీఘర్,ఏప్రిల్11:**ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రెండో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ జట్టును ముంచింది. ముల్లన్‌పూర్‌లో ఆరెంజ్ ఆర్మీ నిర్దేశిరచిన 220 పరుగలు ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు బాదిన ప్రియాన్ష్ ఆర్య(57), ప్రభ్‌సిమ్రన్ సింగ్(51) లక్ష్యాన్ని కరిగించగా.. శివాంగ్ కుమార్(3-33) వరుస వికెట్లతో ఆశలు రేపాడు. కానీ, నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన శ్రేయాస్ అయ్యర్(69 నాటౌట్) మరో ఓవర్ ఉండగానే పంజాబ్‌ను గెలిపించాడు. భారీ స్కోర్ కొట్టినా సరే పసలేని బౌలింగ్ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వరసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ముల్లన్‌పూర్‌లో అభిషేక్ శర్మ(74 28 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసంతో పంజాబ్ కింగ్స్‌కు 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిరచిన ఆరెంజ్ ఆర్మీ.. పవర్ ప్లేలోనే దండిగా రన్స్ ఇచ్చుకుంది.

# ఆసియన్ బ్యాడ్మింటన్‌లో ఆయుశ్ శెట్టి సంచలనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** భారత బ్యాడ్మింటన్‌లో చారిత్రాత్మక విజయం నమోదైంది. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి సంచలనం సృష్టించాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్, డిఫెండింగ్ ఛాంపియన్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)ను ఓడించి ఆయుశ్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్‌ను 10-21తో కోల్పోయినప్పటికీ పట్టువదలకుండా పోరాడి గెలిచాడు. హోరాహోరీగా సాగిన పోరులో 10-21, 21-19, 21-17 తేడాతో ఆయుశ్ విజేతగా నిలిచాడు. కేవలం మూడు సెట్లు మాత్రమే ఉండే సెమీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఓడాడు ఆయుష్. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అద్భుతం చేశాడు. వరుసగా రెండు సెట్లలో గెలిచి ÷నైల్‌కు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆయుశ్ షెట్టి ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ÷నైల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా తొలిసారి భారత్ తరఫున ÷నైల్‌కు చేరారు. ఒకవేళ ÷నైల్‌లోనూ గెలిచి స్వర్ణం సాధిస్తే ఆయుష్.. తొలి భారత షట్లర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

# నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే అసత్య ప్రచారం : మంగ్లీ

సినీ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆర్థిక వివాదం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. మైక్రో ఫైనాన్స్ పేరుతో పది కోట్ల రూపాయల మేర మోసం చేశారంటూ న్యాయవాది సుబ్బారావు చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని మంగ్లీ మండిపడ్డారు. లాయర్ సుబ్బారావు తనపై ఫిర్యాదు చేయడానికి ముందే, తానే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశానని ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నోట్ల కట్టల దృశ్యాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఆ డబ్బు తనది కాదని ఆమె స్పష్టం చేశారు.

ఒక మహిళగా, కళాకారిణిగా సమాజంలో తనకున్న గుర్తింపును హననం చేసేలా జరుగుతున్న ఈ కుట్రపై చట్టపరంగా పోరాడతానని మంగ్లీ హెచ్చరించారు. తన వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆమె కోరారు. కాగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ, ఆమె సోదరుడితో పాటు మరికొందరిపై న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వారి నుంచి ప్రాణహాని ఉందని ఆయన పేర్కొనడంతో పోలీసులు ఇప్పటికే బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొడుతూ మంగ్లీ ఎదురుదాడికి దిగడంతో ఈ వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



# రెట్రో లుక్‌లో కయాదు లోహర్ అదుర్స్!

## ‘ది ప్యారడైజ్‘ నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్..



నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘ది ప్యారడైజ్‘. ఈ సినిమా నుంచి చిత్ర బృందం ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కయాదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో కయాదు సరికొత్త రెట్రో లుక్‌లో ఆకట్టుకుంటున్నారు.


‘దసరా‘ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ‘ది ప్యారడైజ్‘ పై ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలకు తగ్గట్టే మేకర్స్ సినిమాను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా విడుదలైన హీరోయిన్ ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి తమిళ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటం మరో ప్రధాన ఆకర్షణ. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది.

# స్టార్ హీరోకి జోడీగా సాహో బ్యూటీ!



బాలీవుడ్‌లో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో విక్కీ కౌశల్. ప్రస్తుతం ఆయన అమర్ అశ్వత్థామ వంటి పౌరాణిక - చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే -మహావతార్- అనే భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నారు. ఈ సినిమాలో విక్కీ కౌశల్ సరసన నటించేందుకు శ్రద్ధా కపూర్‌తో చిత్ర బృందం సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ప్రచారంతో అభిమానుల్లో సరికొత్త కాంబినేషన్ పై ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకూ విక్కీ కౌశల్ - శ్రద్ధా కపూర్ ఇంతవరకు వెండితెరపై కలిసి నటించలేదు. ఇద్దరూ తమదైన శైలిలో నటనను పండించగల ప్రతిభావంతులు. -సాహో- చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన శ్రద్ధ గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయడంలో దిట్ట. విక్కీ కౌశల్ పీరియాడిక్ లుక్స్‌లో పరకాయ ప్రవేశం చేస్తారనే పేరుంది. ఈ నేపథ్యంలో ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కెమిస్ట్రీ వెండితెరపై అద్భుతమైన మ్యాజిక్‌ను క్రియేట్ చేయడానికి అవకాశం ఉంది. -మహావతార్- చిత్రం భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో రూపొందుతోంది. ఇదొక చారిత్రక నేపథ్యం ఉన్న కథ కావడంతో పాత్రల ఎంపిక విషయంలో దర్శకుడు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శ్రద్ధా కపూర్ తనదైన రాజసంతో ఈ చిత్రంలోని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందని భావించి ఆమెను సంప్ర దించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమిక చర్చలు ముగిశాయని త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. సాధారణంగా పెద్ద సినిమాల్లో కొత్త కాంబినేషన్లు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రొటీన్ జంటల కంటే ఎప్పుడూ చూడని నటీనటులు కలిసి నటిస్తే ఆ సినిమాకు వచ్చే క్రేజ్ వేరుగా ఉంటుంది. విక్కీ కౌశల్ సీరియస్ పర్ఫార్మెన్స్‌కు శ్రద్ధా కపూర్ చరిష్మా తోడైతే అది సినిమాకు విజువల్ పరంగా , మార్కెట్ పరంగా ప్లస్ అవుతుంది. ఈ ప్రాజెక్ట్ ఖరారైతే ఏడాది బాలీవుడ్ నుండి రాబోయే క్రేజీ చిత్రాలలో ఇదొకటిగా నిలుస్తుంది.

# ఓటీటీలోకి ‘ఉస్తాద్ భగత్ సింగ్‘... స్ట్రీమింగ్ తేదీ ఖరారు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ కలయికలో రూపొందిన భారీ చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ‘గబ్బర్ సింగ్’ వంటి సంచలన విజయం తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో విడుదల సమయంలో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. కానీ, పవన్ కల్యాణ్ మార్క్ మేనరిజమ్స్, యాక్షన్ సీక్వెన్స్ అభిమానులను అలరించాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటించగా... దేవి శ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించారు. ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. ఏప్రిల్ 16 నుంచి ‘ఉస్తాద్ భగత్ సింగ్’ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఏకకాలంలో స్ట్రీమింగ్ కానుండటం విశేషం. థియేటర్లలో ఈ సినిమాను వీక్షించే అవకాశం కోల్పోయిన పవన్ అభిమానులు, ఇప్పుడు పాన్-ఇండియా స్థాయిలో తమకు నచ్చిన భాషలో ఓటీటీలో చూసే వెసులుబాటు లభించింది. వెండితెరపై ఫలితం ఎలా ఉన్నా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో మాత్రం ఉస్తాద్ తన జోరు చూపిస్తాడని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# చెన్నైలో రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు



తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర నటుల ఇళ్లలో బాంబులు పెట్టినట్లు వచ్చిన సందేశం చెన్నై నగరాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి ఈరోజు అందిన ఒక బెదిరింపు ఈమెయిల్ పోలీసు యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టించింది. పోయెస్ గార్డెన్‌లోని సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసం, అల్వార్‌పేటలో ఉన్న హీరో ధనుష్ ఇళ్లలో బాంబులు అమర్చామని, అవి ఏ క్షణమైనా పేలవచ్చని ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం బయటకు రావడంతో ఒక్కసారిగా తమిళనాట అభిమానుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు. ఇద్దరు నటుల నివాసాల వద్దకు చేరుకున్న భద్రతా దళాలు సుమారు గంటన్నర పాటు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించాయి. ఇంటి లోపల, గార్డెన్ ప్రాంతం, పరిసరాల్లో అణువణువూ గాలించినా ఎక్కడా ఎటువంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభించలేదు. చివరకు అది ఒక ‘ఫేక్ మెయిల్‘ అని అధికారులు నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే ఎవరో ఆకతాయిలు ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# జయప్రద వారసుడి సినీ అరంగేట్రం

## : వెండితెరకు పరిచయం కానున్న సామ్రాట్



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న సీనియర్ నటి జయప్రద వారసుడు (సోదరుడి కుమారుడు) సామ్రాట్ ఇప్పుడు వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. గత కొంతకాలంగా సామ్రాట్ హీరోగా ఎంట్రీ ఇస్తారంటూ సాగుతున్న ప్రచారానికి ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ లభించింది. సామ్రాట్‌ను టాలీవుడ్‌కు గ్రాండ్‌గా పరిచయం చేసేందుకు ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ సిద్ధమైంది. భారీ బడ్జెట్‌తో కూడిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టడానికి ముందు సామ్రాట్ నటన, డ్యాన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రత్యేక శిక్షణ పొంది అన్ని విధాలా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు పాన్-ఇండియా గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో జయప్రద స్వయంగా రంగంలోకి దిగారు. సామ్రాట్ సరసన నటించేందుకు టాలీవుడ్‌లోని ఒక టాప్ హీరోయిన్ అయితేనే బాగుంటుందని ఆమె భావిస్తుండటంతో, ప్రస్తుతం చిత్ర యూనిట్ ఒక క్రేజీ హీరోయిన్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పరిశ్రమలోని ఇద్దరు ముగ్గురు అగ్ర తారలతో ప్రాథమిక చర్చలు జరిగినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం. కథా చర్చల నుంచి సాంకేతిక నిపుణుల ఎంపిక వరకు ప్రతి విషయంలోనూ జయప్రద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. త్వరలోనే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. జయప్రద వారసుడిగా సామ్రాట్ వెండితెరపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతారో చూడాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613